ABN ఆంధ్రజ్యోతి

28/01/2024

వింద్ స్వెప్ వైకల్య సవరణ శస్త్రచికిత్స .. ఈ తరహా సర్జరీ ఇదే మొదటిసారి





ఆపరేషన్‌కు ముందు, తర్వాత,... దాడి వెంకటేశ్వర్లు

గుంటూరు (మెడికల్), జనవరి 27: విండ్ స్వెప్ డిఫార్మిటీ అనే అరుదైన సంక్లిష్టమైన కీళ్ల సమస్యతో 15 ఏళ్లుగా బాధపడుతున్న వ్యక్తికి గుంటూరుకు చెందిన ప్రముఖ జాయింట్, రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ శివయ్య పోట్ల, క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ తరహా వైకల్య సవరణ సర్జరీ చేయడం గుంటూరులో ఇదే మొదటిసారని ఆయన ప్రకటించారు. బాపట్ల జిల్లా కొలగానివారిపాలెం గ్రామానికి చెందిన దాడి వెంకటేశ్వర్లు (70) 15 ఏళ్లుగా తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. ఆయన మోకాళ్లు వంగిపోయి, అరిగిపోయి అస్థిరంగా మారాయి. ఇటీవల నొప్పితో నడవలేక దాదాపు మంచం పట్టారు. ఆయన కుడి మోకాలు 40 డిగ్రీలు లోపలకు వంగిపోయింది. (బో లెగ్/వారస్ డిఫార్మిటీ)